# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

ఫిబ్రవరి 12, 2013

## బీజేపి జాతీయ సంవాద్దాత, ఎం.పి., శ్రీ ప్రకాష్ జవదేకర్ గారి పత్రికా ప్రకటన

2జి కుంబకోణం కేసులో సి.బి.ఐ. కి పబ్లిక్ ప్రాసిక్యూటరుగా వ్యవహరించిన ఎ.కె. సింగ్ ని పదవి నుండి తొలగించి అతనిపై ఆ కేసులో నిందితులతో కుమ్మక్కైనట్టు కేసు నమోదు చేసిన విషయం, కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం సి.బి.ఐ.ని ఎన్నో కుంబకోణాల్లో వినియోగం, దుర్వినియోగం చేస్తున్నదని బీజేపి చేసిన ఆరోపణను ద్రువీకరిస్తూ ఉన్నది.

వెలుగులోకి వచ్చిన సంచలనాత్మకమైన విషయం ఏమిటంటే సింగ్ అభియోగం మోపినవారి వాదనను 2జి కుంబకోణం నేరస్తులకు తెలియచేయడం అనేది సి.బి.ఐ. కంటే, యు.పి.ఎ. యొక్క చర్యలకు అద్దం పడుతున్నది.

దీనినిబట్టి చూస్తె, కాంగ్రెస్ అన్నీ కుంభకోణాలనూ ఎలా కప్పిపెడుతున్నది అనే విషయాన్ని బట్టబయలు చేస్తున్నది. కొన్ని సందర్భాల్లో పరిశోధనా విభాగాన్ని, ఇతర సందర్భాల్లో వాదించే న్యాయవాదుల విభాగాన్ని దీనికి వాడుతున్నది.

ప్రజావేదన పెల్లుబికిన తరువాతే 2జి కుంబకోణంలో ప్రభుత్వం 2009లో సి.బి.ఐ విచారణను ఆదేశించింది, కానీ అది సుప్రీం కోర్టు పర్యవేక్షనలోకి వచ్చేంతవరకు ప్రారంభమే కాలేదు.

పార్లమెంటులో పి.ఎ.సి. నివేదికను ఇంతకి ముందు విస్సిన్నం చేయడం, ఇప్పుడు జే.పి.సి. విచారణను స్తంబింపజేయడం, కాంగ్రెస్ యొక్క వ్యూహాన్ని ఖరారు చేస్తున్నాయి. 2జి కుంబకోణం సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన పి. చిదంబరంపై విచారణకు అనుమతించక పోవడం ఆ కేసును మూసేసే ప్రయత్నంలో భాగమే.

సి.బి.ఐ. యొక్క ప్రాసిక్యూటర్ల శాఖలో న్యాయవాదుల నియామకాలు లోక్ పాల్ యొక్క ఆమోదంతోనే జరగాలని పార్లమెంటులోని లోక్ పాల్ విషయాలపై నియమించిన సెలెక్ట్ కమిటీకి బీజేపి వ్రాతపూర్వకమైన విన్నపాన్ని ఎప్పుడో చేసింది.

2జి కుంబకోణం కేసులో అభియోగం మోపిన వారికీ, నిందితులైన వారికీ మధ్య వెలుగులోకి వచ్చిన ఈ సంచలనాత్మకమైన, దిగ్భ్రాంతి చెందించే సంబంధాలపై సంపూర్ణ స్వాతంత్ర్య విచారణను జరిపించాలని బీజేపి డిమాండు చేస్తున్నది.

వెలుగులోకి వచ్చిన విషయాల వెలుగులో ప్రజలకు సి.బి.ఐ. స్వాతంత్ర్య ప్రతిపత్తిపై ఉన్న నమ్మకం ఇంకా ఉడిగిపోయిన ఈ సందర్భంలో కాంగ్రెస్ ఈ దేశ ప్రజలకు వివరాలను ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## యాసిన్ మాలిక్ విషయం

యాసిన్ మాలిక్ జే.కె.ఎల్.ఎఫ్. తరపున పాకిస్తాన్ లో భారత్ కి వ్యతిరేకంగా తలపెట్టిన ప్రదర్శనను ఆపడానికి కూడా ప్రయత్నించని యు.పి.ఎ. ప్రభుత్వం చేతగానితనాన్ని బీజేపి ఖండిస్తున్నది. హింసాత్మక తీవ్రవాది అఫ్జల్ గురును ఉరి తీసిన సందర్భాన్ని పుర్కరించుకొని, మాలిక్, ఇతరులు ఆ సభా ప్రాంగణాన్ని భారత దేశంపై పద దాడికి వాడారు.

భారత దేశాన్ని ఇంకా కించపరచాలాసే ఉద్దేశంతో యాసీన్ మాలిక్, ముంబైలో 26/11 దాడిలో 156 మంది మరణానికి, 302 మంది గాయాలకు కారకులైన ఎల్.ఇ.టి. అధ్యక్షుడు హాఫీజ్ సయీద్ ను తన భారత వ్యతిరేక ప్రసంగానికి స్వాగతించారు.

ప్రభుత్వం అతని ప్రయాణపత్రాలను వెంటనే రద్దు చేసి, ఇకముందు అతను తలపెట్టే భారత వ్యతిరేక ప్రసంగాలపై గట్టి మందలింపు ఇవ్వాలని, బీజేపి డిమాండు చేస్తున్నది.

## రెండంకెల్లో ధరల పెరుగుదల

వినియోగదారుల ధరల పెరుగుదల మరొకసారి జనవరి 2013లో 10 శాతాన్ని అధిగమించింది. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భారత ఆర్థిక వ్యవస్థను రెండూ  చిన్న, పెద్ద  తరహాల్లో నిర్వహించడంలో విఫలమైనది, దానికి సామాన్యుడు వెల కట్టవలసి వస్తున్నది.

ఒక వైపు దేశ గరిష్ట ఉత్పత్తి (జి.డి.పి.) 5% ఉండగా, వినియోగదారులు కట్టే ధరలు 11% ఉండడం వలన సామాన్యుడు రెండు దెబ్బలను ఒకేసారి ఎదుర్కోవలసి వస్తున్నది. ఒక వైపు అతని ఆదాయం స్తంభించడం, మరోవైపు నిత్యావసర వస్తువులు ఎంతో పెరగడం జరిగింది.

అన్నింటికంటే అద్వాన్నమైనదేమిటంటే, కేంద్ర స్టాటిస్టిక్స్ సంస్థ (సి.ఎస్.ఒ.) దేశం అభివృద్ధిలో నత్తనడక నడుస్తుందని కనబడుతున్న విషయాన్ని అంగీకరించడం, దానిని పునరుద్ధరించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపడాన్ని, ఆర్థిక మంత్రి పి. చిదంబరం సవాలు చేయడం.

కనీవినీ ఎరుగని ఈ ఆర్థిక పరిస్తితి వలన గత డిసెంబరులో పారిశ్రామిక ఉత్పత్తులు డిసెంబరు 2011తో పోలిస్తే 0.6% పడిపోయాయి. గనులు, కర్మాగారాలు, విద్యుత్, వినియోగ వస్తువుల ఉత్పత్తుల లాంటి మౌళిక పారిశ్రమల ఉత్పత్తులు పడిపోయాయి.

విదేశీ లావాదేవీలలో పెలితి, ప్రభుత్వ ఆదాయ వ్యయాల్లో పెలితి నిరంతరం పెరుగుతున్నాయి. అటువంటి సందర్భంలో విదేశాలలో క్రుంగిన ఆర్థిక వ్యవస్థను కారణంగా చూపడంకంటే, ప్రభుత్వం అత్మపరిసీలన చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలి.

## పి.జే. కురియన్ విషయం

ప్రతిరోజు సూర్యనేల్లి బలాత్కారం కేసును గురించి వెలువడుతున్న క్రొత్త విషయాలు పి.జే.కురియన్ రాజ్య సభ ఉపాధ్యక్షుడుగా కొనసాగలేని పరిస్తితిని కల్పిస్తున్నాయి. మా రాష్ట్ర శాఖతో సంప్రదించిన తరువాత, అతను నీతి పరంగా బాధ్యత వహించి తనపై వచ్చిన ఆరోపణలు తొలగే వరకు పదవిని విడనాడాలని బీజేపి డిమాండు చేస్తున్నది.

(ఒ.పి. కోహ్లి)

కేంద్ర కార్యాలయ అధికారి